యాదగిరిగుట్టలో వీధి దీపాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్టలో వీధి దీపాల ప్రారంభం

యాదగిరిగుట్ట, జనవరి16 : ప్రజల సౌకర్యార్థం యాదగిరిగుట్ట పురపాలక సంఘం 4వ వార్డులో కౌన్సిలర్ సీస విజయలక్ష్మీకృష్ణ గౌడ్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 4వ వార్డు మీదుగా యాదగిరిపల్లి, ఎన్సీ కాలనీకి, యాదగిరిపల్లి నుంచి పట్టణానికి వెళ్లే ప్రజల ఉపయోగార్థం వీధి దీపాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. వీధి దీపాల ఏర్పాటుకు కృషి చేసిన కౌన్సిలర్ అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్, ముక్యర్ల మల్లేశ్‌యాదవ్, బిట్టు సరోజ, గౌలికార్ అరుణ, నాయకులు కాటబత్తిని ఆంజనేయులు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మిట్టపల్లి పాండు

ఆటో డ్రైవర్లకు రూ.15వేల జీవన భృతి ఇవ్వాలి

● సోమేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షుడు పాండుగౌడ్

ఆలేరు రూరల్, జనవరి 16 : కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో తాము జీవనోపాధి కోల్పోయామని సోమేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షుడు మిట్టపల్లి పాండుగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లంతా రోడ్డున పడాల్సి వచ్చిందన్నారు. మహాలక్ష్మి పథకంతో 90 శాతం మహిళలు బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారని, దాంతో తమకు జీవనోపాధి లేకుండా పోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమకు జీవన భృతి కింద నెలకు రూ.15 వేలు అందజేయాలని కోరారు. సమావేశంలో ఆటో డ్రైవర్లు వెంకటేశ్, మల్లేశ్, ప్రభాకర్, కృష్ణ, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రియాలలో సర్వే నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

భూదాన్‌పోచంపల్లి, జనవరి 16 : ఎన్ఎస్ఎస్ శీతాకాల శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం మండలంలోని కమలానగర్, ఇంద్రియాల గ్రామంలో పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్‌యూనిట్-1, యూనిట్- 2 ఆధ్వర్యంలో వేర్వేరుగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సర్వే కార్యక్రమం చేపట్టారు. 'అధికారిక విద్య, సాధారణ ఉపాధి లేని యువత' అంశాలపై ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు సాయివర్ధన్, జ్యోతి, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్ యాదగిరిని సన్మానిస్తున్న సర్పంచ్ యాదయ్య

పాలడుగు సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ

మోత్కూరు, జనవరి 16 : మండలంలోని పాలడుగు సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ఆలయం ఆవరణలో జరిగిన సమావేశంలో గ్రామానికి చెందిన బండ యాదగిరిని అధ్యక్షుడిగా, సర్పంచు మరిపెల్లి యాదయ్యను గౌరవాధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా కొంపెల్లి గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా పబ్బు హన్మయ్య, సహాయ కార్యదర్శిగా ఆళ్ల సోమప్ప, కోశాధికారిగా గూడె మధుతోపాటు 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ వీరయ్య, యాదిరెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

కావలెను

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 9640248588, 9365043965.
NTW-323056

ఉద్యోగ అవకాశము

ప్రముఖ కంపెనీలో ఫుల్ టైం పార్ట్ టైం జాబ్స్ అవకాశం అర్హత 10th to డిగ్రీ & MBA. B.Tec. హౌస్ వైఫ్స్, ఎంప్లాయిస్ (ఎటువంటి ఫీజ్ లేదు) సంప్ర:6281817942.
NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రాజాపేట : పాముకుంటలో వేసిన సంక్రాంతి ముగ్గుతో మహిళలు, చిన్నారులు



ఆత్మకూరు(ఎం) : ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళకు బహుమతి అందజేస్తున్న సర్పంచ్ నగేశ్, ఎంపీటీసీ కవిత

ముగిసిన మూడ్రోజుల సంక్రాంతి

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయానికి అద్దం పట్టే మూడ్రోజుల సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. మహిళలు తమ ఇండ్ల ముందు అందమైన ముగ్గులు వేసి రంగులు అద్దారు. వాటిల్లో ఆవు పేడతో తయారు చేసిన గొబ్బెమ్మలను పెట్టి పసుపు, కుంకుమ, గరక, పిండిగొమ్ములు, రేగి పండ్లు, నవధాన్యాలతో అలంకరించారు. నువ్వులు, బెల్లం, బియ్యంతో పులగం చేసి దేవుడికి నైవేద్యంగా పెట్టారు. పండుగకు వచ్చిన ఆడబిడ్డలు, అల్లుళ్లు, బంధువులతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొన్నది. పండుగను పురస్కరించుకొని పలు గ్రామాల్లో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. చివరి రోజు మంగళవారం కనుమ సందర్భంగా రైతులు తమ పశువులకు స్నానం చేయించి పూజించారు. వాటికి ఇష్టమైన దాణా, పిండి వంటలను ఆహారంగా అందించారు. మహిళలు కుటుంబ సమేతంగా ఆలయాల్లో పూజలు చేశారు. చిన్నారులు పోటీపడుతూ పతంగులు ఎగురవేశారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి 16

ఆత్మకూరు(ఎం) : కబడ్డీ పోటీలో తలబడుతున్న క్రీడాకారులు

భువనగిరి కలెక్టరేట్ : వడాయిగూడెంలో ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు, యువతులు

నారాయణపురంలో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి

● మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ● క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 16 : క్రీడాకారుల కోసం మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గత మూడ్రోజులుగా నిర్వహిస్తున్న ఎస్ఎన్‌పీఎల్ 3వ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ముగిశాయి. ప్రథమ స్థానం పుట్టపాక, ద్వితీయ గుజ్జ జట్లు గెలుపొందాయి. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదపడుతాయని పేర్కొన్నారు. యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ సత్తా చాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏపూరి సతీశ్, నాయకులు మందుగుల బాలకృష్ణ, ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నర్సింహ, జక్కిడి చంద్రారెడ్డి, అంతటి ధన్‌రాజ్, కరంటోతు శ్రీనునాయక్, కొన్‌రెడ్డి నర్సింహ, భిక్షపతి నాయక్, ఉప్పల రాజు పాల్గొన్నారు.

పాత ఇనుప సామాను వ్యాపారి దారుణ హత్య

ఖలీమొద్దీన్(ఫైల్)

మోత్కూరు, జనవరి 16 : మున్సిపాలిటీ కేంద్రంలోని అంగడిబజార్‌కు చెందిన పాత ఇనుప సామాను వ్యాపారి ఎండీ ఖలీమొద్దీన్(70) దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖలీమొద్దీన్ కొంతకాలంగా పాత ఇనుప సామాను వ్యాపారం చేస్తూ ఒంటరిగా జీవిస్తున్నాడు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి ఆయుధాలతో తలపై దాడి చేయడంతో వృద్ధ వ్యాపారి మృతి చెందాడు. మంగళవారం ఉదయం రోజువారీగా పాలు పోసేవారు చూసి ఖలీమొద్దీన్ మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు తెలిపారు. చౌటుప్పల్ ఏసీపీ మొగిలయ్య పర్యవేక్షణలో డాగ్‌స్క్వాడ్ బృందంతో తనిఖీ చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రామన్నపేట సీఐ మోతీరామ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

అక్షింతలు పంపిణీ చేస్తున్న పీఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు

వలిగొండ, జనవరి 16 : అయోధ్యలో రామమందిరం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మండలంలోని టేకులసోమారంలో అయోధ్య రాముడి అక్షింతలను పీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పనుమటి నరేందర్‌రెడ్డి, పనుమటి దామోదర్‌రెడ్డి, చేగూరి శంకర్, మురళీధర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, చేగూరి అంజయ్య, రాజమల్లు, సత్తిరెడ్డి, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రామన్నపేట, జనవరి16 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి బెంచీపై పడుకొని అలాగే మృతి చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు మృతదేహాన్ని దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడు 60 ఏండ్ల వయసు కలిగి ఉంటాడని, కుడి కాలుకు కట్టు కట్టి ఉందని, ఆచూకీ తెలిసిన వారు పోలీస్‌స్టేషన్ నంబర్ 8712662487కు సమాచారం ఇవ్వాలని ఏఎస్ఐ తెలిపారు.

ఆర్థిక సాయం

రామన్నపేట, జనవరి16 : మండలంలోని ఇంద్రపాలనగరానికి చెందిన పల్లపు దేవేందర్ ఇటీవల అకాల మరణం చెందాడు. మంగళవారం కాంగ్రెస్ నాయకుడు పూస బాలకిషన్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ గర్దాసు సురేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు సింగనబోయిన గణేశ్, పెద్దగోని వెంకటేశం, మశ్చేందర్, గోపాల్‌రెడ్డి, పుట్టల నర్సింహ, నరేశ్ ఉన్నారు.

భువనగిరి : అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని తాజ్‌పూర్‌కు చెందిన కోట మహంకాళి కుటుంబ సభ్యులకు ఉప సర్పంచ్ ర్యాకల సంతోష్‌శ్రీనివాస్ రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

అనారోగ్యంతో టెక్నికల్ అసిస్టెంట్ నర్సింహ మృతి

● నివాళి అర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, జనవరి16 : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి నర్సింహ వలిగొండలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ తాటిపాముల శేఖర్‌గౌడ్, గంగుల రాజిరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, ఎడ్ల సురేందర్‌రెడ్డి, నకిరేకంటి రవి, ఆవనగంటి నగేశ్, అయిటిపాముల పెద్దులు, అరవింద్ ఉన్నారు.

వలిగొండ : ఎంపీడీఓ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామానికి చెందిన నర్సింహ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మంగళవారం స్థానిక ఎంపీపీ నూతి రమేశ్‌తోపాటు ఎంపీడీఓ గీతారెడ్డి నర్సింహ మృతదేహానికి నివాళి అర్పించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అదుపు తప్పిన లారీ

భువనగిరి కలెక్టరేట్, జనవరి 16 : డ్రైవర్ నిర్లక్ష్యంతో లారీ అదుపుతప్పిన ఘటన పట్టణ పరిధిలో మంగళవారం జరిగింది. హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న టీఎన్54పీ 0299 నంబర్ గల లారీ మంగళవారం ఉదయం భువనగిరి బైపాస్ సమీపంలోకి రాగానే డ్రైవర్ అజాగ్రత్తగా నడుపడంతో లారీ ఒక్కసారిగా అదుపు తప్పింది. దాంతో రోడ్డు ఎడమ వైపునకు దూసుకెళ్లి పూర్తిగా ఒరిగిపోయింది. ఒకవేళ లారీ కుడివైపునకు వస్తే జాతీయ రహదారి కావడంతో పెను ప్రమాదం సంభవించేదని స్థానికులు, వాహనదారులు పేర్కొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

రాజాపేట, జనవరి 16 : యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు అన్నారు. మంగళవారం మండలంలోని జాల గ్రామంలోని యువకులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, బాల్‌రెడ్డి, ఠాకూర్ బీకంసింగ్, పున్‌రాజ్‌సింగ్, భగత్‌సింగ్, ముత్యంరెడ్డి, దొబ్బల గణేశ్, యువకులు పాల్గొన్నారు.

రమేశ్‌కు సన్మానం

రాజాపేట, జనవరి 16 : మండలంలోని బేగంపేట వాసి దేవి రమేశ్ జేఎన్‌టీయూ నుంచి ఫార్మసీ విభాగంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ చేతుల మీదుగా ఈ నెల 5న గౌరవ డాక్టర్‌రేట్ అందుకున్నాడు. కాగా, మంగళవారం మండలంలోని బేగంపేటలో బాల్య స్నేహితులు రమేశ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జక్క శ్రీనివాస్, ఇండ్ల కరుణాకర్, చింతగారి యాదగిరి, మూల నర్సింహులు, నీల రమేశ్, మూల శ్రీను, వలబోజు రమేశ్ పాల్గొన్నారు.

జైపాల్‌రెడ్డికి ఘన నివాళి

రామన్నపేట, జనవరి16 : మాజీ కేంద్ర మంత్రి, దివంగత జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. జిల్లా నాయకుడు గంగుల రాజిరెడ్డి, పట్టణాధ్యక్షుడు జమీరొద్దీన్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, గోదాసు పృథ్వీరాజ్, అక్రం, నాసర్, కూనూరు కృష్ణ, ఎర్ర శేఖర్, కేశవదాసు వెంకటేశం, బషీరుద్దౌలా, నోముల ప్రవీణ్, పరమేష్, అజార్ పాల్గొన్నారు.

జైపాల్‌రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

నేడు విద్యుత్‌కు అంతరాయం

చౌటుప్పల్, జనవరి16 : పట్టణంలోని రాంనగర్, విద్యానగర్, కృష్ణానగర్, వినాయకనగర్, బీసీ కాలనీలో బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రాజుల సతీశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

విరాళం అందజేస్తున్న వ్యాపారవేత్త విష్ణు

శివాజీ విగ్రహ ఏర్పాటుకు విరాళం

ఆత్మకూరు(ఎం), జనవరి16 : మండల కేంద్రంలో శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న శివాజీ విగ్రహ ఏర్పాటుకు మంగళవారం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త తొర్ర విష్ణు రూ.50 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, ఎంపీటీసీ యాస కవిత, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు కోరె మల్లేశం, అఖిలపక్ష నాయకులు, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్పర్సన్ మోహన్‌రావు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్స్ అందజేత

సంస్థాన్‌నారాయణపురం, జనవరి16 : మండలంలోని పుట్టపాక గ్రామానికి మర్రి నర్సిరెడ్డి స్మారక ట్రస్ట్ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఐకాన్ ఆధ్వర్యంలో క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్పర్సన్ తీగల మోహన్‌రావు చేతుల మీదుగా మంగళవారం ఎంపీటీసీ మర్రి వసంతరెడ్డికి ఫ్రీజర్ బాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టపాకలో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. జిల్లా కో ఆర్డినేటర్ సతీశ్‌కుమార్, జీఎస్టీ కో ఆర్డినేటర్ జెల్లా దశరథ, అధ్యక్షుడు గోపగోని యాదగిరి, సెక్రటరీ రొక్కం నీలంరెడ్డి, సభ్యులు మర్రి మహేందర్‌రెడ్డి, విజయ్‌మోహన్, శేఖర్, పెద్దులు, రాములు, గాలయ్య పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతో ముద్రించిన క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ ఫణీంద్ర, ప్రజాప్రతినిధులు

కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

● ఆత్మకూరు(ఎం) గ్రామీణ వికాస్ బ్యాంక్ చైర్మన్ ఫణీంద్ర

ఆత్మకూరు(ఎం), జనవరి 16 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలంతా వినియోగించుకోవాలని ఆత్మకూరు(ఎం) గ్రామీణ వికాస్ బ్యాంక్ చైర్మన్ ఫణీంద్ర అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో 'మా సంకల్పం వికసిత భారతం' కార్యక్రమంలో భాగంగా ఎల్ఈడీ స్క్రీన్‌పై కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏఈఓ మనీషా, సీసీలు భాస్కర్, వెంకన్న, ఆశ కార్యకర్తలు, యువజన సంఘాల అధ్యక్షులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అడ్డగూడూరు, జనవరి 16 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సలీం, సైదులు, స్వరూప, రేణుక, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కమిటీ సభ్యులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సాగర్

బీఆర్ఎస్ మహ్మదాబాద్ గ్రామ కమిటీ

సంస్థాన్ నారాయణపురం, జనవరి 16 : బీఆర్ఎస్ మహ్మదాబాద్ గ్రామ నూతన కమిటీని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శివరాత్రి సాగర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గూడూరు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా జనగాం నవీన్, ప్రధాన కార్యదర్శిగా నల్లబోతు చైతన్య, కోశాధికారిగా ముత్యాల శివశంకర్, గౌరవ సలహాదారులుగా ఆరుగురిని ఎన్నుకున్నారు. సమరసింహారెడ్డి, పాపయ్య, మల్లేశ్, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, కుమార్, భుజంగరెడ్డి, ఐలయ్య, శ్రీశైలం, లింగస్వామి పాల్గొన్నారు.